దామోదరాచారికి సత్కారం

అంతర్జాతీయ కవి, అనువాదకుడు డాక్టర్ మంతెన దామోదరాచారిని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రవీంద్రభారతిలో ఘనంగా సత్కరించారు. 'అతిథి' జాతీయ మాస పత్రిక వార్షికోత్సవంలో భాగం గా బుధవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ డాక్టర్ దామోదారాచారిని మెమెంటో, శాలువాతో సత్కరించారు. అంతర్జాతీయ కవిగా అనువాదకుడిగా డాక్టర్ మంతెన దామోదరాచారి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని స్పీకర్ ప్రసాద్‌కుమార్ కొనియాడారు.

– రవీంద్రభారతి, ఫిబ్రవరి 28

డాక్టర్లకు సన్మానం

మెహిదీపట్నం ఫిబ్రవరి 28: హజ్ యాత్రికులకు వైద్య పరీక్షలు నిర్వహించిన గోల్కొండ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లాతోపాటు డాక్టర్ల బృందంను హజ్ కమిటీ ఘనంగా సన్మానించింది. బుధవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో హజ్ కమిటీ ఈఓ షేక్ లియాఖత్, ఏఈఓ ఇర్ఫాన్ షరీఫ్ డాక్టర్లు వినాయక్‌రావు, నాజియా,అఫ్సాజబీన్, సారా, అమ్రీన్‌షేక్‌ను సన్మానించారు. త్వరలో యాత్రికులకు వ్యాక్సినేషన్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని హజ్ కమిటీ ఈఓ షేక్ లియాఖత్ తెలిపారు.

బాపునగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

■ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్కొండ/అంబర్‌పేట, ఫిబ్రవరి28: నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం అంబర్‌పేట డివిజన్ బాపునగర్‌లో రూ. 26 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రహదారుల అభివృద్ధి, ఫుట్‌పాత్‌ల సుందరీకరణ పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అనంతరం ఎమ్మెల్యే బస్తీలో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్‌తో పాటు బస్తీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పేర్కొన్నారు. బుధవారం హిమాయత్‌నగర్ మండల కార్యాలయంలో కాచిగూడ డివిజన్‌కు చెందిన 35 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ సంధ్యారాణితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుర్జుగల్లీలో హనుమాన్ టెంపుల్ వద్ద పవర్‌బోరును ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ప్రతి దేవాలయం వద్ద పవర్‌బోర్

■ కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

అంబర్‌పేట/గోల్కొండ, ఫిబ్రవరి 28: ప్రతి దేవాలయం వద్ద పవర్‌బోర్‌ను ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ బుర్జుగల్లీలోని హనుమాన్ టెంపుల్ వద్ద రూ.6లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పవర్‌బోర్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే భరత్‌నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద రూ.34.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ నిర్మాణానికి బస్తీ పెద్దలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు చుక్క జగన్, నాయకులు ఇ. అజయ్‌కుమార్, శ్యాంరాజ్, పి.గోవర్ధన్‌రెడ్డి, అచ్చిని రమేష్, బాలకృష్ణగౌడ్, పి.కృష్ణాగౌడ్, ఇ.ఎస్.ధనుంజయ, రాజు, రాంరెడ్డి, రఘునందన్, డీసీ మారుతీ దివాకర్, ఈఈ పేర్రా జు, డీజీఎం విష్ణువర్ధన్‌రావు, ఏఈ మాజీద్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లో..

అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌ను బుధవారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సి.కృష్ణయాదవ్, దాసోజు నాగభూషణం చారి, జి.ఆనంద్‌గౌడ్, యశ్వంత్, శ్యాంరాజ్, కృష్ణముదిరాజ్, యాదగిరి, భిక్షపతి, మైలారం రాజు, జైకుమార్, తిరుపతి గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం నానల్‌నగర్ డివిజన్‌లో సమస్యలను కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ ఎమ్మెల్యేకు వివరించారు. అధికారులతో చర్చించి అభివృద్ధి పనులను చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 28

పార్లమెంట్ ఎన్నికలకు అన్ని పార్టీలు సహకరించాలి

అంబర్‌పేట, ఫిబ్రవరి 28 : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సహకారం అందించాలని జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతి దివాకర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని సర్కిల్ కార్యాలయంలో బుధవారం డీసీ వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ ఇప్పటికే ఆర్ఓ, ఈఆర్ఓలకు శిక్షణ ప్రారంభమైందని, మరో రెండు రోజుల్లో ఏఈఆర్‌వోలకు కూడా శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గంలో ఇబ్బందిగా ఉన్న కొన్ని పోలింగ్ బూత్‌లను మార్చాలని పలు పార్టీల నాయకులు డీసీ దృష్టికి తీసుకొచ్చారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లు ఉన్నాయని, వాటిని తొలగించాలని విన్నవించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అక్తర్, శ్రీహరి, బీజేపీ నాయకులు ఇ.అజయ్‌కుమార్, మధుసూదన్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు ఫరీద్, సీపీఎం నాయకుడు ఎం.మహేందర్ పాల్గొన్నారు.

వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన డీసీ మారుతి దివాకర్

ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్ పార్టీ: లక్ష్మణ్

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 28 : స్వాతంత్ర్య వచ్చిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను మోసం చేస్తూనే ఉందని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపీ, డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం బీజేపీ విజయ సంకల్ప యాత్ర పాతబస్తీలో నిర్వహించారు. ఛత్రినాక వద్ద లక్ష్మణ్ మాట్లాడుతూ.. దేశానికి పట్టిన చీడ పురుగు కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎన్నికల సమయంలో అందరికీ ఉచితాలు అన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు షరతులు విధిస్తుండటం ప్రజలను మోసం చేయడమేనన్నారు. మజ్లిస్ పార్టీ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి మద్దతుగా ఉంటుందని విమర్శించారు.

భారత ప్రథమ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ రాజేంద్రప్రసాద్ వర్ధంతిని బుధవారం నాంపల్లిలోని గాంధీభవన్‌లో నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి.కుమార్‌రావు, టీపీసీసీ ఎల్ఎంసీ చైర్మన్ ప్రేమలత అగర్వాల్, టీపీసీసీ కార్యదర్శి మణిలాల్‌షా, ఎ భాస్కర్, జి జయశ్రీ, ఎం.సుజాత, రామస్వామి, శ్రీధర్ తదితరులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

– అబిడ్స్, ఫిబ్రవరి 28

విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వరలక్ష్మి చెప్పారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో బ్యాంక్ జోన్ ఫిన్ సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్, జీకే సాఫ్ట్ సొల్యూషన్ కంపెనీలు పాల్గొనగా 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంపికైన ఫైనల్ ఇయర్ విద్యార్థినులకు పరీక్షల తర్వా నియామకపత్రాలను అందజేస్తామని ఆయా కంపెనీల హెచ్‌ఆర్‌లు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఎఫ్టీఎం చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 28

ఘనంగా దర్జీల దినోత్సవం

గోల్కొండలో రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం దర్జీల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, కుట్టు మిషన్లకు పూజలు చేశారు. అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి.అశోక్, హైకోర్టు న్యాయవాది జీఎల్ నరసింహరావు, బాబా చంద్రపాల్, రాజ్యలక్ష్మి, కొండయ్య, కిశోర్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొని దర్జీలకు శుభాకాంక్షలు తెలిపారు. – గోల్కొండ, ఫిబ్రవరి 28

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా జలమండలి అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ సూచించారు. బుధవారం జలమండలి సీజీఎం దశరథరెడ్డి, జీఎం మహేందర్‌నాయక్, డీజీఎం వికాస్‌తో ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ సమావేశమయ్యారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 28

సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్

ఆటోడ్రైవర్లపై వేధింపులు ఆపాలి

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 28: ఆటోడ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలని ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ అన్నారు. బుధవారం హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆయన మల్లేపల్లి కార్పొరేటర్ జాఫర్ ఖాన్‌తో కలిసి అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మానియా దవాఖానా ఎదుట ఉన్న ఆటోస్టాండ్‌ను సందర్శించారు. అనంతరం సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, ఎస్ఐ సుధాకర్‌తో మాట్లాడి ఆటోడ్రైవర్లపై వేధింపులు ఆపాలని సూచించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఉస్మానియా దవాఖానకు నిత్యం వందలాదిగా వాహనాలు వస్తుండటంతో అంబులెన్స్‌లు, ఇతర రోగులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆటోడ్రైవర్లను వేధించే ఉద్దేశం లేదని, దవాఖాన ఓపీ గేట్ వద్ద ఉండటంతోనే అక్కడి నుంచి తొలగిస్తున్నామని అన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం..

గాంధీనగర్ డివిజన్‌లోని పలు బస్తీల్లో నూతనంగా తాగునీటి, సివరేజ్ పైప్‌లైన్ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ తెలిపారు. బుధవారం డివిజన్‌లోని ఎల్లయ్య బస్తీ, ఇతర బస్తీల్లో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో తాగునీటి, సివరేజ్ సమస్యలను పరిష్కారం కోసం జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. నూతన పైప్‌లైన్ కోసం రూ.87లక్షల బోర్డు నిధులు మంజూరు చేయించామన్నారు.కార్యక్రమంలో గాంధీనగర్ వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణమోహన్, బీజేవైఎం నగర పూర్వ అధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, ఫిబ్రవరి 28

దవాఖానలో మహిళ మృతి

అంబర్‌పేట, ఫిబ్రవరి 28: విద్యానగర్‌లోని ఓ దవాఖానలో వైద్యం వికటించి మహిళ మృతి చెందిందని ఆమె బంధువులు ఆందోళన దిగారు. తప్పుడు మెడికేషన్ కారణంగానే చనిపోయిందంటూ ఆరోపించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

నల్లగొండ జిల్లా దామరచర్లకు చెందిన లక్ష్మి(55) అనారోగ్యంతో బాధపడుతూ నెల రోజుల క్రితం విద్యానగర్‌లోని ఓ దవాఖానలో చేరింది. డాక్టర్లు పరిశీలించి గుండె ఆపరేషన్ చేశారు. కొద్ది రోజులు దవాఖానలోనే ఉన్న లక్ష్మి బోడుప్పల్‌లో ఉంటున్న తన కూతురు నాగమణి ఇంటికి వెళ్లింది. ఆరోగ్యం కుదుటపడుతుందనుకునే లోపే ఒంట్లో నీరు జామ్ కావడంతో మళ్లీ అదే దవాఖానకు వచ్చి డాక్టర్లకు పరిస్థితిని వివరించింది. డాక్టర్లు మందులు ఇచ్చి పంపించారు. రెండు రోజుల తర్వాత కూడా అలాగే ఉండటంతో తిరిగి దవాఖానకు తీసుకువచ్చారు. పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఐసీయూలో చేర్చి చికిత్స మొదలుపెట్టారు. అంతలోనే కిడ్నీ సమస్య వచ్చింది. ఆమెకు ఒకటే కిడ్నీ ఉండటంతో డయాలసిస్ చేయాలని బంధువులకు చెప్పి వెంటిలేటర్ పెట్టారు. అయితే వెంటిలేటర్ పెట్టిన విషయం తమకు చెప్పలేదని బంధువులు ఆరోపిస్తున్నారు. తెచ్చిన మెడిసన్ కూడా ఆమెకు ఇవ్వలేదని, మళ్లీ తమకు ఆ మెడిసిన్ వాపస్ ఇచ్చారని పేర్కొన్నారు. అదేవిధంగా రూ. 3,500 మాస్కు తెచ్చినా ఉపయోగించలేదన్నారు. ఉదయం 10.30కు లక్ష్మి చనిపోయిందని చెప్పడంతో తామంతా ఖంగుతిన్నామని కుటుంబసభ్యులు వాపోయారు. వైద్యం వికటించడంతోనే మృతి చెందిందంటూ ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న నల్లకుంట ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌రావు, ఎస్సై కృష్ణ దవాఖానకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కాగా తాము సరైన చికిత్స చేశామని, సీరియస్‌గా ఉండటంతో ఐసీయూలో ఉంచి బంధువుల సంతకాలు తీసుకున్న తర్వాతనే వెంటిలేటర్ పెట్టామని డాక్టర్లు చెప్పారు. చివరకు కుటుంబసభ్యులు లక్ష్మి మృతదేహాన్ని తీసుకొని వెళ్లిపోయారు.

వీహెచ్‌పీ అధ్యక్షుడిగా నరసింహమూర్తి

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 28: విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా భోజనపల్లి నరసింహమూర్తిని నియమించినట్లు జాతీయ అధ్యక్షుడు అలోక్‌కుమార్ ప్రకటించారు. ఈ నెల 25,26,27 తేదీల్లో అయోధ్యలో నిర్వహించిన విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ సమావేశంలో జాతీయ, వివిధ రాష్ట్ర కమిటీలను ప్రకటించారని వీహెచ్‌పీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శాలివాహన పండరీనాథ్ పేర్కొన్నారు. తెలంగాణకు భోజనపల్లి నరసింహమూర్తిని, భాగ్యనగర్ క్షేత్ర (టీఎస్ అండ్ ఏపీ రాష్ట్రాలు) సంఘటనా మంత్రిగా గుమ్మళ్ల సత్యంను నియమిస్తూ ప్రకటనను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. భాగ్యనగర్ క్షేత్ర భజరంగ్‌దళ్ సంయోజక్‌గా కుమార స్వామి నియమితులైనట్లు తెలిపారు.

పాతబస్తీ వాసికి పీహెచ్‌డీ

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 28: పాతబస్తీకి చెందిన కె.రాజేశ్ పశ్చిమ బెంగాల్, చత్తీస్‌ఘడ్ గవర్నర్ల చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. ఉప్పుగూడ రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన రాజేశ్ ఇరవై ఏళ్లుగా అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం అబిడ్స్ స్టాన్‌లీ ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. మెకానికల్ విభాగంలో రాజేశ్ రాజస్థాన్‌లో జేజేటీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు పాతబస్తీ వాసులు రాజేశ్‌ను అభినందించారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

కార్వాన్, ఫిబ్రవరి 28: ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫ్లెక్సీకి బుధవారం కాంగ్రెస్ కార్వాన్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు కే.క్రిష్ణ ఆధ్వర్యంలో నాయకులు క్షీరాభిషేకం చేశారు. బి బ్లాక్ ప్రెసిడెంట్ చంటిబాబు, రఘు పాల్‌రెడ్డి. చంద్రశేఖర్, పరమానందం, కిషన్, శ్రీకాంత్, నర్సింగ్‌గౌడ్, వనజ, హేమలత, అనిత పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

అబిడ్స్, ఫిబ్రవరి 28: ఇంటరర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. గోషామహల్, నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా గురువారం ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా విద్యార్థులను 8 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. మహబూబియా జూనియర్ కళాశాలలో ముగ్గురు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో అధికారులు వారిని పరీక్షకు అనుమతించలేదు.

కాగా పరీక్షా కేంద్రాల సిబ్బంది విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు చేసి లోపలికి అనుమతించారు.ఎగ్జామినేషన్ సూపరింటెండెంట్‌లు విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధికారులు

దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలెరు వెంకటేశ్ అన్నారు. బుధవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సూపర్ ట్విన్ సిటీస్ హైస్కూల్ 31వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కాలెరు వెంకటేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ ఎం.శశికళ, ప్రిన్సిపాల్ ఎం.చంద్రమోహన్, అవోపా అధ్యక్షుడు శంకర్, రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

■ ఓయూ వీసీఓఎస్‌డీ రెడ్యానాయక్

■ ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సుల్తాన్‌బజార్/అబిడ్స్/కార్వాన్/ముషీరాబాద్/మెహిదీపట్నం/అంబర్‌పేట/చిక్కడపల్లి, ఫిబ్రవరి 28: విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉస్మానియా యూ నివర్సిటీ వీసీ ఓఎస్‌డీ ప్రొఫెసర్ బి రెడ్యానాయక్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో ఆయన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో మల్టీడిసిప్లనరీ దృక్పథం(ఎంపీఎస్ఐటీ–2024)ఒక్క రోజు జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థి, తెలంగాణ గిరిజన సంక్షేమం డైరెక్టర్, ఐఏఎస్ ఈ. వెంకటనర్సింహారెడ్డి 30 లక్షల విలువ చేసే 50 కంప్యూటర్లను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ కెమిస్ట్రీ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు, సీఐఎంఏపీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జ్ఞానేష, ఓయూ యూసీఈ ఐటీ విభాగం డాక్టర్ అబ్దుల్ హమీద్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే. లక్ష్మణ్‌నాయక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, జగదీశ్వర్, డాక్టర్ ఎం వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

☛ సర్ సీవీ రామన్‌ను విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలని స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక అన్నారు. కళాశాల సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్శిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ జి రజిత, కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కె కృష్ణారావు, కళాశాల డైరెక్టర్ ఎ.వినయ్‌బాబు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమేష్, సైన్స్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ డాక్టర్ విఅనురాధ, సైన్స్ క్లబ్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

☛ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్' ఆధ్వర్యంలో బుధవారం అబిడ్స్‌లో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛత్రినాక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీహెచ్ చంద్రశేఖర్, కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్, ప్రభుత్వ జిల్లా సైన్స్ హైదరాబాద్ జిల్లా అధికారి సి.ధర్మేంద్రరావు, ప్రముఖ విద్యావేత్త, జ్ఞాన భారతి మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రావు పాల్గొని మహనీయుడు సర్ సీవీ రామన్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు యాదవ్‌ను సర్ సీవీ రామన్ స్మారక అవార్డు 2024కు ఎంపిక చేయగా ఏసీపీ చంద్రశేఖర్ ఆయనకు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త జక్కుల విజ్ఞత, పలుపార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

☛ గుడిమల్కాపూర్ డివిజన్ జాఫర్‌గుడాలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో బుధవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను బీజేపీ యువ నాయకుడు దేవర వంశీతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు.

☛ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం విద్యానగర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు సర్వే ఆఫ్ ఇండియాను సందర్శించి రసాయన ప్రయోగాలు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుకన్య, సుచిత్రాసింగ్, బంగ్లా భారతి, అధ్యాపకులు డాక్టర్ జె.చిన్నబాబు, డాక్టర్ అనిల్‌కుమార్, పి.సురేఖ, మల్లీశ్వరి, విష్ణుప్రియ, షీబారాణి, శ్రీదేవి, ఇష్రత్ తదితరులు పాల్గొన్నారు.

☛ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రాంనగర్ రెడ్ కాన్వెంట్ స్కూల్‌లో సైన్స్‌ఫేర్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్‌లు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఓయూ ఫిజిక్స్ హెచ్ఓడీ ప్రొఫెసర్ శ్రీనివాస్, ముషీరాబాద్ ఎంఈఓ చిరంజీవి పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. స్కూల్ అధినేత కటకం రఘు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

☛ కార్వాన్ నియోజకవర్గం బాపూఘాట్ సమీ పంలోని గాంధీనగర్‌లోని విద్యానికేతన్ పాఠ శాలలో బుధవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పలు అంశాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి పాల్గొన్నారు.

☛ డీడీ కాలనీలోని నారాయణ హైస్కూల్‌లో సీవీ రామన్ జయంతిని పురస్కరించుకొని బుధవారం సైన్స్ డే నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పరిశోధన